# మహాలయ పక్షం అంటే?

భాద్రపద బహుళ పాడ్యమి మొదలుకొని అమావశ్య వరకూ ఉన్న పదిహేనురోజులను మహాలయ పక్షంగాను, పిత్రు పక్షంగాను నిర్ణయింపబడినది. ఈ తిధులలో అఖండమైన అద్భుత తిధి 'త్రయోదశి'.

జన్మనిచ్చిన తల్లి–తండ్రి మరణించాక పిత్రుదేవలతో 'కర్మ'ను వారి సంతానం తప్పని సరిగా ఆచరించాలి. దేహం విడిచిన ఆత్మకు అనగా పిత్రుదేవతలకు ఒక రోజు మనకు ఒక సంవత్సర కాలం. ప్రతీ సంవత్సరం అతని వారసులు నెరవేర్చే ఆబ్దికం వలన పిత్రుదేవతలకు ప్రతినిధం ఆహారం శక్తి లభిస్తుంది. దేహవ్యవస్థ కల్గిన మానవులకు లోనికి తీసుకొన్న ఆహారం జీర్ణ వ్యస్థవలన శక్తిగా మారి దేహానికి శక్తి లభిస్తుంది. దేహం నశించి 'ఆత్మ' రూపులైన పిత్రు దేవతలకు దేహవ్యవస్థ లేని కారంగా వారికి విస్తరాకు లేదా అరటి ఆకులో వడ్డించిన ఆహారం అనబడే పదార్ధంలోని 'శక్తి'ని గ్రహించగల్గుతారు.

మన పిత్రుదేవతలు మరణానంతరం శూన్యలోకం లేదా అటు పిత్రులోకం పొందుదురు. కొందరు ఆ పరమాత్మలో లీనమైపోదురు. మరికొందరు దేవలోకంలో ప్రవేశించి గతకాలంలో వారి అసలు స్ధానాలుపొందుదురు. మరికొందరు గంధర్వులై గంధర్వలోకంలో ప్రవేశించుదురు. ఇలా వారివారి గత స్ధానాలు, గత లోకాలకు తరలి వెళ్ళుదురు.

మన ఆషాఢ మాసం రెండువ పక్షము మొదలు భాద్రపద కృష్ణ పక్షము వరకూ సుమారు ఐదు పక్షములు పిత్రుదేవతలు అన్న, పానీయ శక్తులకు యిబ్బంది పడుదురని మన ఋషీశ్వర్లు వారి వారి దివ్యదృష్టితో గ్రహించారు. ఈ అన్న పానాదుల శక్తి కొరకు ఆయా పిత్రుదేవతలు వారి వారి వంశీయుల గృహాల చెంతకు వచ్చెదరు. ఈకోవలోనే ఒకనాడు మరణించిన పిత్రుదేవతలు వారసుల స్వప్నములలో కన్పించుదురు. మన సూర్య మండలంలో గల భూ మండలం ఈ సూర్యగ్రహం ఆధారంగా జీవనం కొనసాగును.

భారత సంగ్రామంలో మరణ సమయంలో కర్ణుడు శ్రీకృష్ణ పరమాత్మని ఒక కోరిక కోరినాడు. తన మరణానంతరం తన జన్మ రహస్యాన్ని ధర్మరాజుకి తెలిపి తనకు పిండ ప్రధానం చేయించమని కర్ణుడు శ్రీకృష్ణపరమాత్మని కోరగా తధాస్తు అని ఆ కృష్ణపరమాత్మ అనడం జరిగింది. తత్ ఫలితంగా ధర్మరాజు కర్ణుని మరణానంతరం కర్ణునికి ధర్మరాజు చేత పిండ ప్రధానం గావించడమే కాకుండా ఆ మహాయుద్ధంలో మరణించిన 77వేల మందికి ఆ ధర్మరాజు చేత పిండ ప్రధానం చేయించాడు. ఇది ప్రతిఫలం ఆశించకూడని చర్య. ఈ మహాలయ పక్షంలో భాద్రపద కృష్ణ త్రయోదశి మఖా నక్షత్రంలో ఎలాంటి ఆహార పదార్ధంతోనైనా శ్రాద్దం వడ్డించిన యెడల కోరిన పిత్రుదేవతలు క్షణాలలో అస్ధలానికి వచ్చిఅట్టి శ్రాద్దం గ్రహించుదురు. లేదా పిత్రుదేవతలు మరణించిన తధినాడు అనగా ఈ మహాలయ పక్షంలో శ్రాద్దం పెట్టిన యెడల ఆయా పిత్రుదేవతలు ఖచ్చితంగా వచ్చి గ్రహించి, కర్తలను ఆశీర్వదించి, తమ తమ ఆత్మ శక్తిని ఆయా కర్తలకు ప్రదానం చేసి వంశాభివృద్ధి, ఆరోగ్యాభివృద్ధి, ధనాభివృద్ధి కల్గునట్లు ఆశీస్సులు ఒసంగి తిరిగి వారి వారి లోకాలకు వెళ్ళిపోదురు.

తమ తమ తల్లిదండ్రులు మరణించిన తిధులు తెలియనివారు ఈ మహాలయ పక్షంలో భాద్రపద కృష్ణత్రయోదశి నాడు మఖానక్షత్రంలో శ్రాద్దం చేయడం మహా గొప్ప ఋణ ఫలం తీర్చుకొనువారు అగుదురు.

ఈ మహాలయ పక్షంలో చేసే శ్రాద్దం నదీతీరాలలోగాని, వారివారి గృహములలో గాని చేయవలెను. సామూహిక మరణాలు, గుప్త మరణాలు, శాపగ్రస్త మరణాలు, తిధి తెలియని మరణాలు, త్రిదోష మరణాలు, ఏక దోషం, ద్విదోషం మరణం పొందిన వార్లకు మహాలయ పక్షంలో శ్రాద్దం నిర్వహించడం మంచిది.

భారత మహా యుద్దానంతరం మరణించిన తమ తమ వారి కొరకు రోదిస్తున్న స్త్రీలను బంధువులను వారివారి సంతానం చేత, ధర్మరాజుచేత మరణానంతర కర్మలు చేయించగా మరణించిన దేహం వదలినవారు అంతా ఒక్కసారి ఆసమయంలో భాహ్యనేత్రాలకు కన్పించడమైనది. అట్టి వారితో వెళ్ళిపోవాలని కోరుకొన్న స్త్రీలను నదీస్నానం చేయించగా, ఆ స్నానం ఆచరిస్తుండగా ఆ నదిలో ఆదేహాల నుండి ఆత్మలు బయటకు వచ్చి మరణించి ఆత్మరూపులై తమ తమ భర్తలతో ఆనాటి స్త్రీ ఆత్మలు ఉర్ధ్వ లోకాలకు వెళ్ళిపోయినవి. హైందవ మరణానంతరం కర్మకాండ అంతటి ప్రాసత్యం కల్గినది.

ఉత్తరాయణ కాలంలో మరణం పొందిన ఆత్మలు, పుణ్యలోకాలకి వెళ్ళిపోతాయి. ఆ పుణ్యలోకాలలో ఎలాంటి బాధలు ఉండవు. దక్షణాయనంలో దేహం విడిచిన ఆత్మలు ఉన్నత లోకాలకి వెళ్ళడం కలగదు. అంచేతనే భీష్మాచార్యుడు దక్షణాయణంలో హంపశయ్యపై పరుండి తనకు యివ్వబడిన స్వచ్ఛంద మరణం యోగంతో ఉత్తరాయణ ఘడియాలు ప్రారంభం అయిన తదుపరి దేహం విడవటం జరిగింది. ఈ కంప్యూటర్ కాలంలో కూడా కొంతమంది ఉన్నతులకు స్వచ్ఛంద మరణం యోగం కలదు.